# ప్రభుత్వ దవాఖాన అప్పుడెట్లుండే.. ఇప్పుడెట్లయింది..

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనం
- ఆశీర్వదించండి.. పూసాల కులస్తుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ



కలెక్టరేట్: పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



సారంగాపూర్ : బీర్‌పూర్‌లో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 5: పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ దవాఖాన అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లయిందో చూడాలని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పాత బస్టాండ్‌లో ఇరుగ్గా ఉన్న ప్రభుత్వ దవాఖానను అభివృద్ధి చేశానని, రూ.500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించి పేదల చెంతకు సర్కారు వైద్యాన్ని తెచ్చామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్‌లో ఆదివారం పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాత బస్టాండ్ వద్ద సరైన వసతులు లేక ఇరుకైన భవనంలో ప్రభుత్వ దవాఖాన ఉండేదని, దానిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. నేడు సీటీస్కాన్‌తోపాటు ఎన్నో రకాల వైద్య పరీక్షలు చేసే స్థాయికి తీసుకువచ్చామన్నారు. ఎమ్మెల్సీ కవిత సహకారంతో ప్రభుత్వ దవాఖానలో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ధరూర్ క్యాం పులో 100 పడకలతో నూతన దవాఖానను నిర్మించామని అదేవిధంగా 650 పడకల సామర్థ్యం గల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సైతం తీసుకువచ్చామన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యనందించే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవించే పూసాల కులస్తుల సమస్యలను పరిష్కరిస్తానని, టీఆర్నగర్‌లో జిల్లా పూసాల సంఘ భవనానికి 20 గుంటల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో ప్రతి మహిళకు రూ. 3వేల పెన్షన్‌ను అందిస్తామని, కేసీఆర్ బీమా పేరుతో ప్రతి పేద వ్యక్తికి రూ.5 లక్షల బీమా అందిస్తామని, దశల వారీ గా ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని పెంచుతామన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని, మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తొలిప్రేమ శ్రీనివాస్, చైని సురేందర్, కిషన్, నగేశ్, తిరుమలేశ్, తిరుపతి, నవీన్, తన్నీరు పవన్, దీపక్, సంపత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో 30 మంది చేరిక

సారంగాపూర్, నవంబర్ 5: బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ చైర్మన్ నేరెల్ల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం బీర్‌పూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్త, పాత అనే తేడా లేకుండా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కండ్ల ముందే అభివృద్ధి

- జగిత్యాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సంజయ్‌కుమార్‌ను గెలిపించండి
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- జగిత్యాల అర్బన్, రూరల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం



జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల/ సారంగాపూర్, నవంబర్ 5: బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కండ్లముందే కనిపిస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మున్నూరు కాపు కుల బాంధవులతో, సారంగాపూర్ మండలకేంద్రంలో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంత ఆయాచోట్ల మాట్లాడుతూ, రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని రంగాలను సమానంగా చూస్తూ అభివృద్ధి, సంక్షేమంలో ఎక్కడా లేని విధంగా పలు పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల బాగుకోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. జగిత్యాల నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాలను జిల్లా కేంద్రంగా మార్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి నాయకుడిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పూర్తి సహకారం అందిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో అర్బన్ మండల ఎంపీపీ ములాసపు లక్ష్మి, సర్పంచులు తిరుపతి, నాడెం రత్నమాల శంకర్, ఎంపీటీసీ చిత్తారి స్వప్న-శ్రీనివాస్, ప్యాక్స్ వైస్‌చైర్మన్ సురేందర్, ఉప సర్పంచులు మహేశ్, తిరుపతి మున్నూరు కాపు సంఘం నాయకుడు హరి అశోక్ కుమార్, మున్నూరు కాపు నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీలు కోల జమున, ములాసపు లక్ష్మి, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కోల శ్రీనివాస్, ఎంపీటీల ఫోరం అధ్యక్షుడు జోగినిపెల్లి సుధాకర్ రావు, మండల యూత్ అధ్యక్షుడు సిలివేరి మదన్ కుమార్, మున్నూరుకాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం పట్టణాధ్యక్షుడిగా రాజేందర్

విద్యానగర్, నవంబర్ 5: కరీంనగర్‌లో ఆదివారం పట్టణ ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించారు. కాగా, అధ్యక్షుడిగా నగునూరి రాజేందర్ ఎన్నికయ్యారు. రాజేందర్‌కు ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, ఎన్నికల కన్వీనర్ రాచమల్ల ఆంజనేయులు, కో-కన్వీనర్ ఏవీ మల్లికార్జున్, ఎన్నికల న్యాయ సలహాదారు బండ శివకుమార్, ఎన్నికల పర్యవేక్షకులు చంద రాజు, శివనాథుని శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నగునూరి రాజేందర్ మాట్లాడుతూ, గత పదిహేను సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గానూ ఈ గౌరవం దక్కినట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



రాజేందర్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు

## అభివృద్ధిని చూసి గెలిపించండి



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ సతీమణి రజిత

కరీంనగర్ రూరల్, నవంబర్ 5: కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ సతీమణి రజిత కోరారు. కరీంనగర్ రూరల్ మండలం దుబ్బపల్లి, జూబ్లీనగర్‌లో ఆదివారం ఆమె ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. అలాగే, రెండు గ్రామాల్లో గంగుల కమలాకర్ సోదరుడు సుధాకర్ తన సతీమణితో పాటు గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సిరిగిరి దుర్గా, రుద్ర భారతి, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, కరీంనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బతి రంగారెడ్డి, సిరిగిరి రమేశ్, రుద్ర రాములు, కుమార్, మునిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



మహిళకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కుటుంబసభ్యులు

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు

కొత్తపల్లి, నవంబర్ 5: రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ, కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి మంత్రి గంగుల కమలాకర్‌తోనే సాధ్యమవుతుందని, ఈ విషయం ఇప్పటికే రుజువైందన్నారు. మరోసారి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బూత్ ఇన్‌చార్జులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లావాసికి విశిష్ట ప్రాణదాత పురస్కారం



మహ్మద్ బాబుకు అవార్డు అందజేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా గుంతకల్‌లో ఆదివారం రెడ్ డ్రాప్ సేవా సమితి 12వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ బాబు జాన్‌కు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ విశిష్ట ప్రాణదాత పురస్కారం అందజేశారు. కాగా, మహ్మద్ బాబు జాన్ 71 సార్లు రక్తదానం చేశారు. క్రమంలో జిల్లాకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా బిల్లు బీజేపీ ఎన్నికల డ్రామా

తెలంగాణచౌక్, నవంబర్ 5: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఎన్నికల డ్రామా అని ఐద్వా జిల్లా కార్యదర్శి నాగమణి పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వాటా ఎంతో ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐద్వా నగర కమిటీ నాయకులు పాల్గొన్నారు.